సీఎం జగన్ పాలనలోనే రాష్ట్ర ప్రజలు సురక్షితం


ఉండి: 3వ నెంబర్ సచివాలయం వద్ద ప్రగతి నివేదికను ఆవిష్కరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్


వీరవాసరం: నవుడూరులో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు


భీమవరం అర్బన్: వెంపలో ప్రగతి నివేదికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఉండి: రాష్ట్ర ప్రజలంతా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే సురక్షితంగా ఉన్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. ఉండి మూడవ సచివాలయ పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో ప్రజలు పొందిన సంక్షేమ లబ్ధి రూ.26.57 కోట్ల వివరాలను తెలిపే ప్రగతి నివేదికను పీవీఎల్ ప్రారంభించారు. అనంతరం నిమ్మన పేట సెంటర్‌లో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ గత ప్రభుత్వానికి జగన్ ప్రభుత్వానికి మధ్య ఉన్నతేడాను ప్రజలంతా గమనిస్తున్నారన్నారు.అర్హతే కొలమానంగా రాజకీయాలకు అంతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ సభ్యులు రణస్తుల కనకదుర్గ మహంకాళి, సర్పంచ్ కమతం సౌజన్యబెనర్జీ, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కల్యాణ్‌వర్మ, వైఎస్సార్ సీప మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు, రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షుడు కరిమెరక చంద్రరావు,మునుకోలు సింహాచలం,కరిమెరక శివనాగరాజు, గ్రామపార్టీ అధ్యక్షుడు కరిమెరక మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

భీమవరం పట్టణంలో...

భీమవరం(ప్రకాశం చౌక్): స్థానిక 19వ వార్డులో వార్డు ఇన్‌చార్జి మాదాసు రంగబాబు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముందుగా పార్టీ నాయకులు వార్డులో ర్యాలీ నిర్వహించి పార్టీ జెండా ఆవిష్కరించారు. అలాగే ఇంటింటికీ వెళ్లి రాష్ట్రానికి సంక్షేమ పథకాలను వివరించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సభలో పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, పార్టీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడే యుగంధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ పాలన నూటికి నూరు శాతం అందించారన్నారు. కార్యక్రమంలో రేవూరు గోగరాజు, గంటా సుందర్ కుమార్, నందమూరి ఆంజనేయులు, కందికట్ల ఎడ్వర్డ్, ఇంటి సత్యనారాయణ, పాలపర్తి జోనా, కరీముల్లా భాష, ముద్దుల కరుణాకర్, కానబోయిన వెంకటరమణ, పాలివేలి మంగ, అల్లూరి నాగవల్లి, కె విజయదుర్గ, పెన్నాడ శ్రీను, శేషాద్రి హరిబాబు, మారోజు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నవుడూరులో

వీరవాసరం: బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాత్రమేనని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు తెలిపారు. నవుడూరులో మంగళవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవుడూరు సచివాలయం పరిధిలో సుమారు 20 కోట్ల రూపాయల మేర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు. అనంతరం సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్‌కుమార్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గొలగాని సత్యనారాయణ, గూడూరి ఓంకార్, దేవిరెడ్డి గోపాలకృష్ణ, యాళ్లబండి ఏడుకొండలు, పిల్లి నర్సింహమూర్తి, చింతపల్లి కొండా, బి.వెంకయ్య, గెడ్డం భాస్కరరావు, చికిలే మంగతాయారు, బొల్లెంపల్లి శ్రీను, యర్రంశెట్టి శ్రీనివాసరావు నూకల కనకారావు, కడలి శ్రీరాములు, కోడే అప్పారావు పాల్గొన్నారు.

వెంపలో...

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక నాడు–నేడు ద్వారా సర్కారు పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేశారని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలంలోని వెంపలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు అధ్యక్షతన మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయనరసింహరాజు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు మళ్లీ అమలు కావాలంటే కచ్చితంగా సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలన్నారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, అల్లూరి కృష్ణంరాజు, వెంప సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ కలిదిండి మురళీకృష్ణంరాజు, ఎంపీటీసీ సభ్యురాలు చిలకపాటి కుమారి, ఆదాము, జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ కొట్టి కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు


రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్


తెలుగు మహా సభల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం (ప్రకాశంచౌక్): పేదల గృహాలను నిర్మించే జగనన్న కాలనీలకు పూర్తిస్థాయిలో అన్ని మౌలిక వసతులను కల్పిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో మంగళవారం నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ముందుగా రూ.1.95 కోట్లతో వేండ్ర కాలువ వెంబడి విస్సాకోడేరు వంతెన వద్ద నుంచి జగనన్న కాలనీ పైపులు చెరువు వరకు నిర్మించే బీటీ రోడ్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం 9 లక్షల రూపాయలతో నిర్మించే మారుతి నగర్ ఎంట్రెన్స్ నుంచి రజకులు కమ్యూనిటీ హాల్ వరకు సీసీ డ్రైన్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారుగా 12 వేల మందికి పైగానే పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించడంతోపాటుగా మొదటి విడత గృహ నిర్మాణం కూడా చేపట్టామన్నారు. విస్సా కోడేరు జగనన్న కాలనీలో సుమారుగా నాలుగు వేల 400 మంది పేదలకు ఇళ్ల స్థలాలను సుమారుగా 126 ఎకరాలలో కేటాయించామన్నారు. మొదటి విడతగా 2 వేల మందికి పైగానే పేదలు గృహ నిర్మాణాలు ప్రారంభించారని, అందుకే కోటి 95 లక్షల నిధులతో బీటీ రోడ్డును నిర్మించేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. అలాగే ఈ కాలనీలో ఇప్పటికే విద్యుత్ సౌకర్యాన్ని కల్పించామని, ప్రత్యేకంగా ఒక సబ్ స్టేషన్ కూడా నిర్మిస్తున్నామని ఈ పనులు చివరి దశకు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. అలాగే జగనన్న కాలనీలో అంతర్గత రోడ్లు కూడా నిర్మించడం జరుగుతుందని, తాగునీటికి సంబంధించి కూడా చర్యలు తీసుకున్నామన్నారు. స్థలాలు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని త్వరితగతిన గృహ నిర్మాణాలను జరుపుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మేడిది జాన్సన్, వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, పట్టణ కమిటీ అధ్యక్షుడు తోట భోగయ్య, నాయకులు కోడే యుగంధర్, కామన నాగేశ్వరరావు, ఏఎస్ రాజు, గాదిరాజు రామరాజు, చెల్లబోయిన సూర్యప్రకాష్, అల్లూరి నాగవల్లి, గంటా సుందర్‌కుమార్, కట్టా రవి, మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, ఎంఈఓ త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి

భీమవరం: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. అండర్ 14 సబ్ జూనియర్ ఫెన్సింగ్ రాష్ట్ర స్థాయి చాంపియన్షిప్ పోటీలు విజయనగరంలో ఈనెల 8 నుంచి పదో తేదీ వరకు జరిగాయి. ఈ ఛాంపియన్షిప్ పోటీలలో భీమవరంకు చెందిన విద్యార్థులు రెండు గోల్డ్, వన్ సిల్వర్, బ్రాంచ్1, మెడల్స్‌ను దక్కించుకున్నారు. ఈ విజేతలకు కోచ్‌గా వ్యవహరించిన గుణ్ణం కృష్ణమోహన్‌ను, విజేతలు మంతెన సమీక్ష (గోల్డ్ మెడల్), కె.రితేష్ (గోల్డ్ మెడల్), ఎం అమల శ్రీజ (సిల్వర్ మెడల్), కె.ప్రెట్టి (సిల్వర్ మెడల్), బి.శశి కార్తీక్ (బ్రోంజ్ మెడల్)లను మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజేతలు ఫిబ్రవరి 11 నుండి జరిగే నేషనల్ చాంపియన్షిప్ పోటీలలో కూడా పాల్గొంటున్నారని కోచ్ కృష్ణమోహన్ వెల్లడించారు.

తెలుగు మహా సభల కరపత్రాల ఆవిష్కరణ

ప్రతి ఒక్కరూ మాతృ భాషను మర్చిపోకూడదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. రాజమండ్రిలో జనవరిలో 5, 6, 7 తేదీల్లో నిర్వహించనున్న అంతర్జాతీయ తెలుగు మహాసభల కరపత్రాలను మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. మాతృ భాషతోనే ఇతర భాషలు వస్తాయన్నారు. దేశ భాషల్లో తెలుగుకు ప్రత్యేక స్థానం ఉందని వివరించారు. కార్యక్రమంలో గుండా రామకృష్ణ, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు తోట భోగయ్య, పి.సుబ్రహ్మణ్యం, కె.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా కార్తీక వన సమారాధనలు


ఉండి: దాసాంజనేయస్వామి ఆలయం వద్ద అన్నసమారాధనలో పాల్గొన్న భక్తులు

భీమవరం (ప్రకాశంచౌక్): స్థానిక అగ్రికల్చర్ మార్కెట్ యార్డు ప్రాంగణంలో దివ్యాంగులకు శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం కార్తీక వనసమారధన నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ సేవా కేంద్రాల్లో విశిష్ట సేవలను అందిస్తున్న 24 మందిని సత్కరించారు. ఈ సందర్భంగా సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి సేవలను కొనియాడారు. అరుణోదయ మనోవికాస కేంద్రం శ్రీ వెంకటేశ్వర బదిరుల పాఠశాల, ఇమాన్యుయేల్ చిల్డ్రన్స్ ఆశ్రమం ,డాక్టర్ రమణ రాజు అంధుల పాఠశాల విద్యార్థులు ఈ వనసమారాధనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కంతేటి వెంకటరాజు, గంధం వెంకట విశ్వేశ్వరరావు, చీడే అమ్మాజి, జయశ్రీ, ఫిజియోథెరపిస్ట్ కె.ఇందిర, ఎండీ సరోజినీ పాల్గొన్నారు.

ఉండిలో

ఉండి: కార్తీకమాసం చివరి మంగళవారాన్ని పురస్కరించుకుని ఉండి సెంటర్‌లో ఉన్న పంచముఖ దాసాంజనేయస్వామి ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెడ్పీటీసీ సభ్యురాలు రణస్తుల కనకదుర్గమహంకాళి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. పాములపర్రు గ్రామానికి చెందిన తోటరాము తదితర దాతల ఆర్థిక సహాయంతో అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన కమిటీ సభ్యులు తెలిపారు.

వెంకయ్య వయ్యేరు పంట కాలువ కలుషితం


మురుగు, వ్యర్థ నీరు చేరడంతో కలుషితంగా ఉన్న వెంకయ్య వయ్యేరు పంట కాలువ


పంట కాలువలో వలలకు చిక్కిన మొండిజాతి గురకలు

ఆకివీడు: వెంకయ్య వయ్యేరు పంట కాలువ పూర్తిగా కలుషితమైపోయింది. కాలువలోకి వ్యర్థ నీరు, ముంపునీరు, ఫ్యాక్టరీల నీరు విడుదల చేయడంతో కాలువలోని నల్ల రంగులోకి మారింది. అంతేకాకుండా కాలువ వెంబడి దుర్వాసన వస్తుందని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం కాలువ 6.2 అడుగుల ఎత్తులో ఉధృతంగా నీరు దిగువ ప్రాంతానికి చొచ్చుకువెళ్తోంది. మండలంలోని చినకాపవరం లాకులు, ఓల్డ్‌వయ్యేరు, ఏలూరు పాడు లాకులు పూర్తి షట్టర్లు ఎత్తివేయడంతో కలుషిత నీరు వేగంగా డ్రెయిన్లలోకి వెళ్తుంది అన్ని పంట కాలువల్లోకి కలుషిత నీరు చొచ్చుకుపోయింది. మేజర్, మైనర్ డ్రెయిన్లు, పంట కాలువలు కలుషితనీటితో నిండి ఉన్నాయి. గత రెండు రోజులుగా ఎగువ ప్రాంతం నుండి కలుషిత నీరు కాలువలో ప్రవేశించి ఉధృతంగా ప్రవహిస్తుంది. కలుషిత నీటితో తెల్లజాతి చేపలు మృతి చెందాయి. కలుషితనీటిలో పెరిగే గురక జాతి చేపలు కాలువలో కొట్టుకుంటుంటే మత్స్యకారులు వలలు వేసి పట్టుకుంటున్నారు. అయితే ఈ కాలువలో సుమారు 23 డ్రెయిన్ల నీరు ఎగువ ప్రాంతం నుంచి కలుస్తూ ఉంటుందని, దీంతో కాలువ నీరు కలుషితమైపోయిందని జలవనరుల శాఖ ఏఈ గునుపూడి రాము చెప్పారు. పంట కాలువ ఎగువ ప్రాంతానికి డ్రెయిన్‌గా ఉండటం వల్ల ఇబ్బంది ఏర్పడిందన్నారు. ప్రస్తుతం కాలువలోకి గోదావరి నీరు విడుదల చేయడానికి కాలువ ఉధృతంగా ప్రవహిస్తున్నందున కొత్త నీరు వదిలితే గట్లు తెగిపోతాయన్నారు. వ్యర్థ నీటిని లాకుల ద్వారా డ్రెయిన్లలోకి పంపిస్తున్నామన్నారు.

ఉండికి చేరిన ఝాన్సీరాణి మృతదేహం

ఉండి: గత నెల(నవంబర్) 25న ఖతర్‌లో మృతి చెందిన ఉండి పెదపేటకు చెందిన అద్దంకి ఝాన్సీరాణి (45) మృతదేహం ఎట్టకేలకు 19 రోజుల తర్వాత స్వస్థలానికి చేరుకుంది. మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో ప్రత్యేక అంబులెన్స్ ద్వారా హైదరాబాద్ విమానాశ్రయం నుంచి ఉండి పెదపేటకు చేరుకుంది. ఆమె మృతదేహాన్ని చూసిన వెంటనే కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు కన్నీరు మున్నీరుగా విలపించారు.అనంతరం స్థానికంగా ఉన్న లూథరన్ చర్చ్ ముందు ఆమె మృతదేహాన్ని ఉంచి ప్రత్యేక ప్రార్థనలు చేసి, పెదపేటలోని శ్మశాన వాటికలో ఆమె మృతదేహాన్ని ఖననం చేశారు.

యువకుడి అదృశ్యంపై కేసు

ఉండి: మండలంలోని మహదేవపట్నం గ్రామంలో చేపల చెరువుపై పనిచేస్తున్న కోళ్ల సురేష్ అనే యువకుడు అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సరేష్ గత ఏడేళ్ల నుండి గ్రామంలోని ఓ రైతు వద్ద చేపల చెరువుపై పని చేస్తున్నాడు. అయితే సురేష్ ఈ నెల 7న బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో చెరువు యజమాని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. వారు సురేష్ ఆచూకీ ఎంత ప్రయత్నించినా లాభం లేకపోవడంతో మంగళవారం పోలీసులను ఆశ్రయించారు.

పేకాడుతున్న ఐదుగురి అరెస్ట్

ఆకివీడు: స్థానిక గుమ్ములూరు రోడ్డులోని డీసీసీబీ బ్యాంక్ వెనుక ఖాళీ స్థలంలో మంగళవారం పేకాడుతున్న ఐదుగురు వ్యక్తుల్ని అరెస్టు చేశామని ఎస్సై నాగబాబు తెలిపారు. వారి వద్ద నుండి రూ. 11వేలు నగదు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. నిందితులను కోర్టులో హాజరుపరిచామని పేర్కొన్నారు.

ఉండిలో..

ఉండి: మండలంలోని యండగండిలో నిర్వహిస్తున్న పేకాటస్థావరంపై పోలీసులు మంగళవారం దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.24,720 నగదును స్వాధీనం చేసుకున్నామని ఏఎస్సై ఎ.సూర్యనారాయణ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

భార్య ఫిర్యాదుతో భర్తపై కేసు

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో భార్య భర్తల గొడవ నేపథ్యంలో రూరల్ ఎస్సై బి. మోహన్‌రావు మంగళవారం కేసు నమోదు చేశారు. భీమవరం రెండోపట్టణంలోని వంశీకృష్ణ నగర్‌కు చెందిన భూపతి రాజు మధుకు ఆమె భర్త ఉదయ శేఖర్ రాజుకు గత కొంతకాలం నుంచి గొడవలు ఉన్నాయి. వీరికి ఒక బాబు ఉన్నాడు. ఈ ఏడాది మార్చి 10న భార్య భూపతిరాజు మధు తన బాబుకు అనారోగ్యంగా ఉంటే గొల్లవానితిప్పలో తాయత్తు కట్టించడానికి కారులో వెళ్తుండగా తన భర్త భూపతిరాజు ఉదయ శేఖర్ రాజు మరో ఇద్దరు తమను పీకపట్టుకుని నోరు మూసి హత్య చేసేందుకు ప్రయత్నించారని భార్య భూపతిరాజు మధు పోలీసులను ఆశ్రయించింది.

వరి చేలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

యలమంచిలి: మార్టేరు వరి పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు మంగళవారం గుంపర్రు, కాంబొట్లపాలెం గ్రామాలలో పర్యటించారు. ఇటీవల మిచాంగ్ తుఫాన్ వలన దెబ్బతిన్న వరి చేలను పరిశీలించారు. తుపాను తాకిడికి తలలు వాల్చిన వరి కంకులు మొలకెత్తకుండా ఉండాలంటే లీటరు నీటిలో 50 గ్రాముల ఉప్పు కలిపి వరి పంటపై పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంవీ కృష్ణాజీ, ఎస్.శ్రీనివాసరావు, వై.సతీష్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు ఉండిలో వై ఏపీ నీడ్స్ జగన్

ఉండి: ఉండి ఒకటో నెంబర్ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు మంగళవారం విలేకరులకు తెలిపారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

వృద్ధాశ్రమానికి కుర్చీల అందజేత

భీమవరం: పట్టణంలోని జిద్దు బ్రహ్మాజీరావు వృద్ధాశ్రమానికి మంగళవారం అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20 ఫైబర్ కుర్చీలు అందజేసి, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కాలాపు వెంకట సత్యసూర్యప్రకాష్, సాయిలక్ష్మి, ప్రసన్నసాయి చేతుల మీదుగా కుర్చీలను అందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోయ రాజా, ఆశ్రమ నిర్వాహకుడు లక్ష్మీనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితులు సురక్షితం

ఉండి: ఎన్నార్పీ అగ్రహారం పాలకేంద్రం వద్ద ఈ నెల 11న జరిగిన రోడ్డు ప్రమాద బాధితులంతా సురక్షితంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారిలో ఆటోడ్రైవర్ తలకు బలమైన గాయం కాగా జి.అన్నపూర్ణ(ఉండి) కుడికాలు విరిగి, తలకు బలమైన గాయమైంది. అలాగే బి.సుజాత(కలిసిపూడి)కి ఎడమ కాలు విరిగింది. వీరు భీమవరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స చేయించుకోగా మరికొంత మంది బాధితులు ప్రైవేటు ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఆటో డ్రైవర్ సిరాపు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కారుడ్రైవ్ చేస్తున్న గొట్టుముక్కల సత్యనారాయణరాజుపై ఏఎస్సై ఏ సూర్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

15న సీఎస్ఎన్ కళాశాలలో సదస్సు

భీమవరం: సర్వోదయ యువవాహిని కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15న భీమవరంలో గాంధీజీ సత్యం–అహింస విధానాలపై సదస్సు నిర్వహిస్తున్నట్లు సర్వోదయ మండలి జిల్లా ప్రధానకార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు మంగళవారం విలేకరులకు తెలిపారు. స్థానిక సీఎస్ఎన్ కళాశాలలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సదస్సుకు సర్వోదయ జాతీయ నాయకుడు జీవీఎస్‌డి ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని ఈ సదస్సులో వ్యక్తి సంస్కారం, సమాజశ్రేయస్సుకు గాంధీ మార్గం దోహదపడే అంశాలపై చర్చించనున్నట్లు ప్రసాదరాజు తెలిపారు.

అంగన్‌వాడీ కార్యకర్తల ఆందోళన

ఉండి: అంగన్‌వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ఆందోళన చేశారు. కార్యక్రమంలో కుసుమ, ఝాన్సీ, చైతన్య, ధనాకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయునికి ప్రత్యేక పూజలు


చెరుకువాడలో లక్షతమలపాకుల పూజ నిర్వహిస్తున్న భక్తులు

ఉండి: కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని మంగళవారం మండల వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో భక్తులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దీనిలో భాగంగా మండలంలోని చెరుకువాడలో ఉన్న అభయాంజనేయస్వామి విగ్రహం వద్ద జూపూడి సుబ్బన్న ఆధ్వర్యంలో లక్ష తమలపాకుల పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం నిర్వహకులు స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు.

ఆకట్టుకున్న ప్రత్యేకాలంకరణ


ప్రత్యేక అలంకరణలో శ్రీ ఉమాసోమేశ్వరస్వామి

భీమవరం (ప్రకాశంచౌక్): కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా భీమవరం పంచమ క్షేత్రమైన ఉమా సోమేశ్వర జనార్ధన స్వామి వారి దేవస్థానంలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ప్రధాన అర్చకులు చెరుకూరి రామకృష్ణ ఆధ్వర్యంలో స్వామి వారిని అలంకరించిన తీరు ఆకట్టుకుంది. పెద్ద సంఖ్యలో దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఈఓ డి.కృష్ణంరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.